# వినియోగహక్కు

viniyogahakku

consumers news website

www. viniyogahakku.com



E-mail:
viniyogahakku@gmail.com

ఎడిటర్–డివి. లక్ష్మీనారాయణ

సెల్ - 9948774542



మార్చి 2018 గుంటూరు


## ఐసిఐసిఐ బ్యాంకిపై వినియోగదారుని విజయం

గుంటూరు -ఐసిఐసిఐ బ్యాంకిపై ఒక వినియోగదారు జిల్లావినియోగదారుల ఫోరంలో కేసువేసి విజయం సాధించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గుంటూరు జిల్లా బావట్లకి చెందిన బి,భావన్నారాయణ గృహ నిర్మాణం నిమిత్తం గుంటూరు లక్ష్మీపురంలోని ఐసిఐసిఐ బ్యాంకి బ్రాంచిలో తన ఇంటి దస్తావేజు తలఖాపెట్టి 2003 ఆగస్టు 30 తేదీన 7,14,850/ రూ॥లు రుణం పొందారు.2014 ఏప్రిల్ 14 తేదీనాటికి వాయిదాలలో బకాయి మొత్తం చెల్లించారు.తదుపరి హామీగా ఉంచిన తన ఇంటి దస్తావేజు వాపసు చేయాల్సిందిగా కోరగా,అవి ఎక్కడో పోయాయని అధికారికంగా నకలు తయారుచేయించి

మిగతా 3వ పేజీలో

## గుంటూరులో పోస్టల్ ఆర్డర్ల కొరత

గుంటూరు- నగరంలో పోస్టల్ ఆర్డర్లకు కొరతగా ఉన్నది.ముఖ్యంగా చంద్రమౌళినగర్‌లోని పోస్టాఫీసులో ఏ విలువగలిగినవి ఐపిఓలులేవు. అలాగే కలెక్టరు ఆఫీసు ఎదురు పోస్టాఫీసులో 10,20 రూ॥ల ఐపిఓలు లేవు. కేవలం 50 రూ॥ల ఐపిఓలు మాత్రమే ఉన్నాయి.ఐపిఓలు ఏ ఆఫీసులో లభ్యం అవుతాయో ఎక్కడ ఉండవో అర్థంకాని పరిస్థితి నెలకొని ఉన్నది. ఐపిఓల కోసం అనేక పోస్టాఫీసులకి వెళ్ళి వాకబు చేయాల్సివస్తోంది. ఏదొక పోస్టాఫీసులో సుదీర్ఘ సమయం లైనులో వేచిఉన్న తర్వాత లేవని చెవుతున్నారు. అందువలన వినియోగదారుల సమయం వృధా అవుతోంది.కొన్ని అవశరాలకు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం క్రింద వంపే దరఖాన్తులకు దరఖాస్తుదారులు ఎక్కువగా పోస్టల్ ఆర్డర్లనే వినియోగిన్తున్నారు. అందువలన వాటికి సహజంగా డిమాండ్ ఏర్పడింది. అయితే అందుకు తగ్గట్లు పోస్టాఫీసుల అధికారులు స్టాకు అయిపోయిన వెంటనేలేదా రెండు రోజులు ముందుగానే ఇండెంటు పెట్టి తెప్పించుకోవాలి. ఒక్కొక్కసారి ప్రధాన కార్యాలయం నుండి సరఫరా ఆలస్యం కావచ్చు, కారణం ఏదైనా ఇబ్బంది పడేది మాత్రం వినియోగదారులే. బ్రాడీపేట మెయిన్ రోడ్‌లోగల హెడ్ పోస్టాఫీసులో ఐపిఓ లు ఏమి ఉన్నాయో

మిగతా 3వ పేజీలో

## మానశిక వేధింపులకు జైలు శిక్ష-చట్ట సవరణ-ఒక పరిశీలన

సాహసోపేత నిర్ణయాలు తీసుకునే ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం.మానశిక వేధింపులకి గురిచేసే అధికారుల చర్యలు నేరంగా పరిగణిస్తూ భారత శిక్షా స్మృతిలోని (ఐపిసి) 330,331 సెక్షన్‌లకు సవరణలు చేస్తోంది. ఈ సందర్భంగా ఒక విశ్లేషణ. ప్రస్తుతం ఐపిసి లోని 330సెక్షన్ ప్రకారం గాయవరచటం.ఈ నేరానికి 3 సంవత్సరాలు జైలు శిక్ష.331సెక్షన్ ప్రకారం తీవ్రంగా గాయపరచటం. ఈ నేరానికి 7 సంవత్సరాలు జైలు శిక్ష .ఈ రెండు సెక్షన్‌లు శారీరక హింసకి నంభంధించివవి.అందువలన ఈ సెక్షన్‌లకు సవరణలు చేసి మానశిక హింసని అదనంగా చేరుస్తు సవరణ చేస్తున్నారు.ఇక ఐపిసి క్రింద పబ్లిక్ సర్వెంట్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటే అది విధినిర్వాహణలో భాగం అయిఉంటే సిఆర్‌పిసి 197 సెక్షన్ క్రింద ఉన్నతాధికారుల అనుమతి తీసుకోవాలి.అయితే ఈ రెండు సెక్షన్‌లు శారీరక హింసకి నంభంధించినవి కావటంతో ఆ చర్యలు విధి నిర్వాహణలో భాగంగా వరిగణించబడవు. అందువలన అనుమతి అవశరం లేకపోవచ్చు. ఇపుడు హింస అంటే మానశిక హింస అనే కొత్త పదం చేరుస్తున్నారు. మానశిక హింస అనే పదం పరిధి చాలా విస్తరించి ఉంటుంది.కుంటి సాకులతో ప్రభుత్వ సేవలు ,ప్రయోజనాలు అందకుండా చేయటం,కనీన సాక్ష్యాధారాలు లేకుండా విచారణలు జరిపి వేధించటం,కష్ట

మిగతా 4వ పేజీలో

## స్టేట్ బ్యాంకిపై ఫోరంలో వినియోగదారుని విజయం

,గుంటూరు- రుణ గ్రహీత భీమాచేసి ఏదైనా ప్రమాదంలో కాలధర్మంచేస్తే అప్పటికి చెల్లించిందిపోగా మిగతా రుణం మొత్తం రద్దు చేయాల్సిందేనని గుంటూరు జిల్లా ఫోరం 21-2-2018 తేదీన తీర్పు వెలువరించింది.వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గుంటూరు చంద్రమౌళినగర్‌కి చెందిన వెలగపూడి రమేష్‌బాబు2011 సంవత్సరంలో బ్రాడీపేటలో 4/11లోగల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో గృహనిర్మాణానికి21 లక్షల రూ॥ల రుణం తీసుకున్నారు. అందులో లక్షా 39 వేలరూ॥లు భీమాక్రింద జమచేసుకున్నారు.

మిగతా 3వ పేజీలో

# ప్రయివేట్ అవినీతి అరికట్టే దిశగా చట్ట సవరణలు

ఇప్పటి వరకు పబ్లిక్ సర్వెంట్ల అవినీతిని అరికట్టటానికి అవినీతి నిరోధక చట్టం అమలులో ఉంది. అలాగే ప్రయివేట్ వ్యక్తులు ప్రజాసేవకులు ఇరువురు కలిసి నిభంధనలను అటకెక్కించి ఏదైనా లబ్ధి పొందితే సైతం అవినీతి నిరోధక చట్టంతోపాటు భారత శిక్షాస్మృతి, ఇతర చట్టాల క్రింద చర్యలు చేపట్టవచ్చు. అయితే ప్రయివేట్ వ్యక్తులు ఏ చట్ట నిభంధనకి వ్యతిరేకంగా ప్రయోజనం పొందినా దాన్ని నేరంగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం ఐపిసి కి సవరణలు చేస్తోంది. దానిని ప్రయివేట్ అవినీతిగా ప్రభుత్వం పరిగణిస్తోంది. ఆ మేరకు రాష్ట్రాల అభిప్రాయాలు కోరింది ప్రయివేట్ అవినీతి వలన నల్లడబ్బు పోగువడుతోందని ప్రభుత్వ అభిప్రాయంగా ఉంది,. అసలు అవినీతి అంటే ఏమిటి? నీతి కానిది అవినీతి అని చెప్పవచ్చు. అయితే దానికి ప్రభుత్వం అర్ధం ఏం చెవుతుందో వేచిచూడాలి. ప్రయివేట్ అవినీతి అనే పదం చాలా విస్తృతమైంది. దాని పరిధి విస్తరించిన కొలది సాగిపోతుంటుంది. ప్రయివేట్ వ్యక్తుల లేక సంస్థల అవినీతి అంచనాలకు అందనన్ని రూపాల్లో ఉంటుంది. కొత్త చట్టం ప్రకారం ఏదైనా చట్ట నిభంధనకు విరుద్ధంగా ఆర్ధిక లబ్ధి పొందితే అది అవినీతి నేరంగా పరిగణింపబడుతుంది. ఉధాహరణకి ఏదైనా ఒక ప్రభుత్వ కార్యాలయంలో నిభంధనలకు అనుగుణంగానే ఏదైనా పని కావాలంటే మధ్యవర్తి లేక దళారిని ఆశ్రయిస్తాం. అతను మన పనిచేసిపెట్టినందుకు అతని సర్వీసు ఛార్జిలతోపాటు అధికారుల మామూళ్ళ కూడా కలిపి తీసుకుని నిర్ణీత కాలంలో మన పనిచేసి పెడతారు అనుకుందాం. నిభంధనలకి అనుగుణంగా ఉన్నపని సైతం అవినీతి మార్గం ద్వారా చేయించాం కాబట్టి దళారి అవసరార్ధి ఇరువురు నేరస్తులే. అలాగని చట్ట ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగవు. పోనీ న్యాయ పోరాటం చేద్దామంటే జీవితకాలం సరిపోదు. మామూళ్లకంటే ఎన్నో రెట్లు ఖర్చు చేయాలి. న్యాయపోరాటంలో నషలీకృతవౌతామని గ్యారంటీ లేదు. అలాగే మరో ఉదాహరణ, మనకి వంటగ్యాసు సరఫరాచేసే ప్రయివేట్ ఉద్యోగి (డెలివరి బాయ్) అసలు ఖరీదు కంటే అదనంగా 30 నుండి 50 రూపాయలు అదనంగా వసూలు చేస్తారు అనుకుందాం . ఆలెక్కన లెక్కలోకిరాని అతని ఆదాయం రోజుకి 500 నుండి వెయ్యిదాకా ఉంటుంది. అది నల్లడబ్బు. ఇక్కడ అదనంగా డబ్బు ఇచ్చిన వినియోగదారు తీసుకున్న ప్రయివేట్ ఉద్యోగి ఇరువురు కొత్త చట్టం ప్రకారం నేరస్తులే. వినియోగదారు ఫిర్యాదు చేసాడనుకుంటే డెలివరి బాయే నిందితుడు అవుతాడు. కాని తదుపరి వినియోగదారుని తిప్పలు వర్ణనాతీతం. వినియోగదారు ఫిర్యాదు చేయకపోతే ఈ ప్రయివేట్ అవినీతిని ఎలా అరికడతారు'? పోనీ పోలీసులు నిఘావేసి తమకితాముగా (సుమోటో) ఇరువురిపై కేసు పెడితే వినియోగదారుని పరిస్థితి ఏమిటి? మామూలు ఇవ్వకపోతే డెలివరి బాయ్ తంతాడు. ఇస్తే పోలీసులు తన్ని లోపలేస్తారు. అనేక వ్యాపారాలు రోజు వేలాది రూపాయలు లావాదేవీలు జరిగినాగాని లెక్కల్లో మాత్రం జీరో బిజినేస్ చూపిస్తారు. అదంతా నల్లడబ్బే. ఇక నివాస స్థలాలు, భవంతులు ,పొలాలు అనేకం వాస్తవ ధరకు కాగితంపై రాసుకునే ధరకు పొంతన ఉండదు. అది విక్రయదారు కొనుగోలుదారు ఇరువురు కలిసి చేస్తున్న ఉమ్మడి నేరం. అందుకు సహకరించేది అధికార యంత్రాంగం. ఆ వరిస్థితిలో నేర నిరూవణ ఎలా చేస్తారు. ? ఇలాంటి నేరాల్లో ఫిర్యాదుదారు ఎవరు? 3వ పార్టికి లేక పోలీసులకు కొత్త చట్టం అవకాశం ఇస్తుందా? పోలీసులకు ఎవరూ సహకరించరు నేరనిరూవణ ఎలా చేస్తారు. అద్దె ఒప్పందాలు సైతం ఇలాగే ఉంటాయి. ఇలా ప్రయివేటు అవినీతి అనేది ఎన్నో రూపాలు సంతరించుకుని ఉంటుంది. ఇన్ని రూపాలకు రూపకల్పన చేసేది పబ్లిక్ సర్వెంట్ల అవినీతే. ప్రయివేట్ అవినీతి అనేది ప్రభుత్వ అవినీతి పునాదులపైనే పటిష్ఠంగా నిలబడి ఉంటుంది. అనధికార వడ్డీ వ్యాపారం, వీధి రౌడీ నుండి ఉన్నత స్థాయి రాజకీయ నాయకుల వరకు చేసే ప్రయివేట్ పంచాయితీలు తాలూకా లెక్కలోకి రాని డబ్బంతా నల్లడబ్బే. కొత్త చట్టం ఇలాంటి నల్లడబ్బు ప్రవాహాన్ని అరికడుతుందా. ప్రభుత్వ కార్యాలయాలలో నిభంధనలకు అనుగుణంగా జరగాల్సిన పనులు ఆటోమాటిక్‌గా వాటంతటవే జరిగే పరిస్థితులు ఉంటే ప్రయివేట్ అవినీతి 90 శాతం తగ్గిపోతుంది. ప్రయివేట అవినీతి అనేది పెరిగిపోతున్న జీవన వ్యయం, నిర్వీర్యం అవుతున్న రాజ్యాంగ వ్యవస్థలు, అమలు జరగని చట్టాలు తదితర అనేక అంశాలపై ఆధారపడి ఉంది. మొదటిగా పబ్లిక్ సర్వెంట్లలో అవినీతికి అవకాశం కల్పిస్తున్న అంశాలు ఏమిటి? అవినీతి నిరోధానికి అవరోధంగా ఉన్న నిభంధనలు ఏమిటి ? వాటిని ముందుగా అధ్యయనం చేసి అవంశోధ, ా లనం తొలగించాలి. నిభంధనలు ఉల్లంఘిస్తే దిగువ స్థాయి ఉద్యోగినుండి ఉన్నత స్థాయి అధికారి వరకు జైలు పాలవుతామనే బెదురు ఉండాలి. అవినీతి ,అధికార దుర్వినియోగం తదితర ఆరోపణలుపై నిర్ణీత గడువులో విచారణ పూర్తికావాలి. ప్రానికృ్యషన్‌కి అవశరమైన చర్యలు చేపట్టాలి. ఇపుడు అలాంటి పరిస్థితులు ఉన్నాయా? ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా లంచాలు లేనిదే పనులు జరుగుతున్నాయా? మన దేశంలో అవినీతి పరులకు ఉన్న చట్టపరమైన రక్షణలు నిజాయితీగా బ్రతికేవారికి ఉన్నాయా, లేక అవినీతి వ్యతిరేక పోరాటం చేసే వారికి ఉన్నాయా? లేవు. సంఘటిత అవినీతి వరులు అసంఘటిత నిజాయితీ వరులపై విరుచుకు పడుతున్నారు. మన దేశంలో పబ్లిక్ సర్వెంట్లకి ఉన్న చట్ట పరమైన రక్షణలే అవినీతి పరులకు కవచంగా ఉవయోగవడుతోంది. యధేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నాగాని ఏమి చేయలేని వరిస్థితి బాధితులది., దర్యాప్తు సంస్థలది. అందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు. ఇటీవల అక్రమ ఆస్తులు కూడబెట్టిన ఒక అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు. సహజంగా అక్రమ ఆస్తుల కేసులో అధికారిని అరెస్టుచేసి తదువరి విచారణ ప్రారంభిస్తారు. అయితే ఆ కేసులో అవినీతి అధికారి తన పలుకుబడి ఉపయోగించుకున్నారు. అంతే ఏసిబి అధికారులు కేవలం అతనికి నోటీసు

మిగతా 3వ పేజీలో

## ప్రయివేట్ అవినీతి...

2వ పేజీ తరువాయి

జారీచేసి మౌనంగా ఉండిపోయారు .అలాంటి పరిస్థితిలో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగాలంటే దళారులను ఆశ్రయించటం తప్పనిసరి.అవినీతి పబ్లిక్ సర్వెంట్లను కాపాడే ప్రభుత్వాలకంటే దళారులే సామాన్య ప్రజల పాలిటి దైవాలు. దర్యాప్తు సంస్థలు ఎంతో కష్టపడి రుజువులు సేకరించి చర్యలకు అనుమతి కోరితే సంవత్సరాల తరబడి పెండింగులో ఉంచి తిరస్కరించిన సందర్భాలు లేకపోలేదు.ఇంత విచ్చలవిడిగా నిర్భయంగా పబ్లిక్ సర్వెంట్లు అవినీతికి పాల్పడుతున్నారంటే వాళ్ళకు ఉన్న రక్షణ నిబంధనలే.అవినీతి పరులకు రక్షణ కల్పిస్తూ అవినీతిని ఎలా అరికడతారో ప్రధాని మోదికే తెలియాలి.మోది ఒక్కరే నిజాయితీగా ఉంటే అవినీతి ఆగిపోదు.సామాన్యుడు సైతం అవినీతికి పాల్పడే పబ్లిక్ సర్వెంట్‌ని బోనెక్కించే పరిస్థితులు ఉండాలి.ఇపుడు ఆ పరిస్థితులు ఉన్నాయా? రాజకీయ అవసరాల కోసం పబ్లిక్ సర్వెంట్లను ఉపయోగించుకుంటారు. అందువలన పబ్లిక్ సర్వెంట్లకు చట్టపరమైన ఎన్నో రక్షణలు కల్పిస్తారు.ఆ రక్షణలే తొలగిస్తే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది.ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తారు. అందుకే పబ్లిక్ సర్వెంట్లకు రక్షణ కవచాలు తొలగించరు. రక్షణ కవచాలు తొలగిస్తే చట్టాలు వాటిపని అవి చేసుకుపోతాయి.అపుడు చట్టం ముందు అందరు సమానమవుతారు. కాని ప్రస్తుతం చట్టం ముందు అవినీతి పరులు గొప్ప. ఉన్న చట్టాలు సక్రమంగా అమలు జరిగే పరిస్థితులు కల్పించి తర్వాత కొత్త చట్టాలు ఎన్ని చేసినా ప్రయోజనం ఉంటుంది.అలాకాకుండా కొత్త నిబంధనలు చేస్తే సత్ఫలితాలను ఇవ్వదు సరికదా అవినీతి పరులకు వారి అక్రమ సంపాదనకు మరొక అక్షయ పాత్ర ఇచ్చినట్లే అవుతుంది. కనుక అవినీతి మూలాలపై సైతం మోది దృష్టి చాలించాల్సిన అవశరం ఎంతైనా ఉంది.

## ఐసిఐసిఐ బ్యాంకిపై....

1వ పేజీ తరువాయి

ఇస్తామని బ్యాంకి అధికారులు వినియోగదారునికి లేఖ రాసారు.కాని మాట నిలుపుకోలేదు.దాంతో వినియోగదారు సేవాలోపం క్రింద 2016 లో జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు దాఖలు చేసారు.సిసి,నంబరు 131/2016 గా నమోదు చేసుకున్న ఫోరం సుదీర్ఘ విచారణ జరిపి 7-2-2018 తేదీన తీర్పు వెలువరించారు.ఆనలైన దస్తావేజు వినియోగదారునికి అందజేయాలని అది సాధ్యంకాకపోతే అధికారికంగా నకలు తయారుచేసి ఇవ్వాలని ఫోరం బ్యాంకి అధికారులను ఆదేశించింది.అంతేకాక దస్తావేజు పోగొట్టినందు వినియోగదారుకి 5 లక్షల రూ॥లు పరిహారం మరియు 5వేల రూ॥లు కోర్టు ఖర్చులు చెల్లించాల్సిందిగా ఆదేశిస్తూ ఫోరం అధ్యక్షులు బి.రామారావు,మహిళా సభ్యురాలు వి.సునీతలతో కూడిన ఫోరం ద్విసభ్య బెంచి తీర్పు వెలువరించింది.

## స్టేట్ బ్యాంకిపై...

1వ పేజీ తరువాయి

వినియోగదారు ఒప్పందం ప్రకారం తీసుకున్న రుణం నిర్ణీతకాలంలో వాయిదాలలో చెల్లిస్తున్నారు. దురదృష్టవశాత్తు 2016సంవత్సరంలో ప్రమాదవశాత్తు వినియోగదారు మరణించారు.విషయం వినియోగదారు అయిన రమేష్ భార్య రమ బ్యాంకు అధికారులకు తెలియజేసారు.రుణానికి సంభంధించి భీమా తీసుకున్న వ్యక్తి మరణిస్తే అప్పటివరకు చెల్లించినదిపోగా మిగతా రుణం ఇక కుటుంబ సభ్యులు చెల్లించాల్సిన అవశరం లేదు.కాని అధికారులు తద్విరుద్ధంగా మిగతా రుణం మొత్తం చెల్లించాలని లేకపోతే ఇంటిని జప్తు చేస్తామని గతించిన వినియోగదారుని భార్యకు నోటీసు జారీచేసారు.దాంతో ఆవిడ మిగతా రుణం చెల్లించారు.తదుపరి బ్యాంకు అధికారుల సేవాలోపంపై గుంటూరు జిల్లా ఫోరంలో ఫిర్యాదు దాఖలు చేసారు.సిసి,నంబరు 88/2017గా నమోదు చేసుకున్న ఫోరం బ్యాంకి అధికారులకు నోటీసు జారీచేసి విచారణ నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా వినియోగదారుని భార్యనుండి వసూలుచేసిన 19,34,584 రూ॥లు చెల్లించే వరకు వడ్డీతో సహా చెల్లించాలని అలాగే మానశిక వేదన కలిగించినందుకు 50 వేల రూ॥ల పరిహారం,5 వేల రూ॥లు ఖర్చులు చెల్లించాలని ఈ ఉత్తర్వులు - వారాల్లో అమలు జరపాలని ఆదేశించారు. ఆ మేరకు అధ్యక్షులు జి.రామారావు,మహిళా సభ్యురాలు టి.సునీతతో కూడిన ఫోరం ద్విసభ్య బెంచి తీర్పు వెలువరించింది.

## పోస్టల్ ఆర్డర్ల...

1వ పేజీ తరువాయి

ఏవి లేవో తెలీదు. అక్కడ సాధారణ స్టాంపుల విక్రయ కౌంటరు, ఐపిఓ లు, రిజిస్టరు పోస్టులు తీసుకునే కౌంటరు రెండు ఉన్నాయి. వినియోగదారులు ఐపిఓ ల గురించి వాకబు చేస్తే ఏవి ఉన్నాయో ఏవి లేవో చెప్పకుండా లైన్‌లో నుంచోమని విసుక్కుంటున్నారు. అంటే ఐపిఓల లభ్యత గురించి తెలుసుకోవాలంటే సుదీర్ఘ సమయం లైనులో నిరీక్షించాల్సి వస్తోంది.సరిపడ ఐపిఓ లు లభ్యం కాకపోవటం, ఐపిఓల లభ్యత గురించి తెలుసుకోటానికి సైతం లైనులో నిరీక్షించాల్సి రావటం వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం సేవాలోపాలుగా పరిగణింపబడతాయి.

కాగా. గుంటూరులో కొన్ని పోస్టాఫీసులలో పోస్టల్ ఆర్డర్ల కొరత గురించి గుంటూరు డివిజన్ పోస్టల్ పర్యవేక్షకుని వివరణ కోరటానికి వినియోగహక్కు ప్రతినిధి ప్రయత్నించగా ఆయన తన కార్యాలయంలో అందుబాటులో లేరు. ఏది ఏమైనా అన్ని పోస్టాఫీసులలో ఐపిఓలు లభించేలా తగు చర్యలు గైకొనాల్సిందిగా వినియోగదారులు కోరుతున్నారు. అలాగే ఐపిఓల లభ్యత గురించిన సమాచారం పోస్టాఫీసుల్లోని ఐపిఓల విక్రయ కౌంటర్లవద్ద ఉంచవలసినదిగా (డిస్‌ప్లే) కోరుతున్నారు .అలాగే ఐపిఓల లభ్యత గురించి పోస్టాఫీసుల వెబ్‌సైట్‌లో సమాచారం లభించేలా తగు చర్యలు తీసుకుంటే వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది.లేకపోతే దేశంలో సాంకేతి పరిజ్ఞానం పరుగులు తీస్తుంటే తపాళా శాఖలో ఇంకా వస్తు,సేవల సమాచారం కోసం పోస్టాఫీసులలో చాంతాండంత క్యూలైన్లలో నిరీక్షించాల్సి ఉంటుంది.

## మానశిక వేధింపులకు....

1వ పేజీ తరువాయి

నస్టాలకు గురిచేయటం తదితర అనేక అధికారుల చర్యలు మానశిక హింసగా చెప్పవచ్చు. ఒక వ్యక్తి గౌరవ ప్రధంగా,ప్రశాంతంగా జీవించే హక్కుకి భంగం కలిగించటం సైతం మానశిక వేధింపులే.అది మానవ హక్కుల ఉల్లంఘన కూడా. ఈ నేరాలు మానశిక హింసగా పరిగణిస్తారు. అధికారుల ఒక చర్యని బాధితుడు మానశిక హింస అంటారు.అదే అధికారి అయితే అది విధి నిర్వాహణలో భాగం అంటారు.విధి నిర్వాహణలో భాగం అయితే అపుడు ప్రభుత్వ ముందస్తు అనుమతి తీసుకోవాలి.మానశిక హింసని విధినిర్వాహణలో భాగమా కాదా అనేది సవరణలో స్పష్టం చేయాలి.లేకపోతే మానశిక హింసకి తిరుగులేని ఆధారాలు ఉన్నాగాని అనుమతి తీసుకోవాలని మెలికపెట్టే అవకాశం ఉంది.అనుమతి అవశరం లేకుండా పోలీసులు కోర్టులు విచారణకి స్వీకరించేలా స్పష్టత ఇస్తూ సవరణ చేయాలి.అలాకాకపోతే అవినీతి కేసుల మాదిరి ప్రాసిక్యూషన్ అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. అపుడు సవరణ సత్ఫలితాలనివ్వదు.

అందువలన ఏ అంశాలు మానశిక హింసగా పరిగణింపబడతాయో ఉదహరిస్తూ సవరణలో స్పష్టం చేయాలి. అలాకాకపోతే అప్పీలుపై అప్పీళ్ళతో సంవత్సరాల తరబడి కేసులు తెమలవు.ఏ చర్యలు మానశిక హింసగా పరిగణించవచ్చో మచ్చుకు కొన్ని అంశాలు పరిశీలిస్తే.... చట్ట పరంగా లభించవలసిన సేవలు, ప్రయోజనాలు అర్హత ఉన్నాగాని సకాలంలో లేక అసలు అందకపోవటం మానశిక హింసగా పరిగణించవచ్చు.అలాగే అకారణంగా ఏదైనా చట్ట నిభంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సేవలు ,ప్రయోజనాలు నిలిపివేయటం మానశిక హింసే. నిరాధార ఆరోపణలపై పదేపదే పలు పర్యాయాలు విచారణలు నిర్వహించి ఎవరైనా వ్యక్తికి కష్ట,నష్టాలకి ,అవమానాలకి గురిచేయటం తద్వారా గౌరవ ప్రధంగా ,ప్రశాంతంగా జీవించే హక్కుకి భంగం కలిగించటం మానశిక హింసలో భాగమే.అయితే ఇలాంటి వేధింపులకి ఆయా చట్టాల క్రింద ఏర్పడిన విచారణ/ దర్యాప్తు సంస్థల అధికారుల నిర్ణయాలను ,చర్యలను ఏ కోర్టులోను ప్రశ్నించటానికి వీలు ఉండదు. వారిపై ఎలాంటి సివిల్,క్రిమినల్ చర్యలు చేపట్టటానికి సైతం వీలు ఉండదు. ఆ మేరకు అయా చట్టాలలో సదుద్దేశ్య చర్యలకు రక్షణ పేరుతో ప్రత్యేకంగా ఒక నిభంధన ఉంటుంది.కేవలం హైకోర్టు లేక సుప్రీంకోర్టులో మాత్రమే వారి చర్యలను ప్రశ్నించే అవకాశం ఉంటుంది.అది చాలా ఖర్చుతో కూడినపని.అందువలన ఐపిసి సెక్షన్ 330,331 క్రింద నేరాలకు ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవశరం లేకుండా.,ఏ చట్టాలలో రక్షణగా ఎలాంటి నిభంధనలు ఉన్నాగాని బాధితులు క్రిమినల్ కేసు దాఖలు చేయటాన్కి వీలుగా తగు సవరణలు చేయాల్సిఉంది.ఆ మేరకు సిఆర్‌పిసి లో సైతం తగు సవరణలు చేయాలి.అలా కాకపోతే ఏదొక చట్టం క్రింద ఉన్న రక్షణ నిభంధనలను అడ్డుపెట్టుకుని కేసులు దాఖలు కాకుండా పబ్లిక్ సర్వెంట్లు పేచిలకి దిగేఅవకాశం ఉంది.కోర్టులు సైతం సందిగ్ధంలో పడి విచారణకి నిరాకరించవచ్చు.

కాగా ,మానశిక వేధింపుల సంఘటనలు ఎలా ఉంటాయో పరిశీలిస్తే.. ఒక జిల్లా వినియోగదారుల ఫోరంలో ప్రతివాది గాని అతని తరపుని ఎవరూ అయిదు వాయిదాలకి హాజరు కాలేదు .అయినాగాని పట్టించుకోకుండా ఫోరం అధ్యక్షులు వాయిదాలు వేసారు.అయితే ఫిర్యాది (వినియోగదారు) ఒక వాయిదాకి హాజరు కాలేదు.అందుకు అనుమతి కోరుతూ ఒకరోజు ముందుగా పిటిషన్ సైతం దాఖలు చేసారు. కాని ఫోరం అధ్యక్షులు కేసు కొట్టివేసి పెద్దమొత్తం ప్రతివాదికి ఖర్చులు చెల్లించాల్సిందిగా ఫిర్యాదిని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.దానిపై బాధిత ఫిర్యాదుదారు రాష్ట్ర ఫోరానికి అప్పీలు చేయగా ఫోరం తీర్పు రద్దుచేసి ,పార్టీలు ఎవరు విచారణకి హాజరు కాకపోయినా దాఖలైన రికార్డుల ప్రకారం తీర్పు వెలువరించాలని తద్విరుద్ధంగా ఫిర్యాది గైర్హాజరు కారణంగా కేసు కొట్టివేయటం చట్టవిరుద్ధమని స్పష్టంచేసి మరల తాజాగా విచారణ జరిపి తీర్పు వెలువరించాల్సిందిగా ఫోరానికి ఆదేశాలు జారీచేసింది.కాని ఫోరం అధ్యక్షునిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.ఈ కేసులో జరిగింది అధికార దుర్వినియోగం .తద్వారా జరిగింది మానశిక హింస.అలాగే మరో సంఘటనలో ఒక ప్రయివేట్ వ్యక్తిపై గిట్టని మరొకరు పదేపదే 8 పర్యాయాలు లోకాయుక్తనందకి ఫిర్యాదుచేసారు.వాటన్నిటిపై లోకాయుక్త విచారణ జరిపి అవన్ని నిరాధార,తప్పు ఫిర్యాదులుగా నిర్ధారించి కేసులు కొట్టివేసారు. అయితే ఆ విచారణలు కారణంగా బాధితుడు 10 సంవత్సరాలు ఎంతో మానశిక వేదనకి,అవమానాలకు,కష్ట నష్టాలకు గురయ్యారు.ఆ విచారణలు లోకాయుక్త చట్ట నిభంధనలకు విరుద్ధంగా జరిగాయి.అది ఖచ్చితంగా మానశిక హింసే.అలాగే మరో సంఘటనలో అవినీతిని వెలుగులోకి తెచ్చి ఆధారాలతో దుర్వినియోగం అయిన ప్రభుత్వ ధనాన్ని రికవరి చేయించిన ఫిర్యాదుదారుని కేసు చివరిలో వాదనల నిమిత్తం స్వయంగా హాజరు కావాల్సిందిగా ఉప లోకాయుక్తనోటీసు జారీచేసారు.తన ఆరోగ్య,ఆర్థిక పరిస్తితులు బాగాలేవని వ్రాతపూర్వక వాదనలు పంపి రికార్డుల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సిందికా కోరుతూ ఫిర్యాది వినతి పత్రం పంపారు. ఫిర్యాది అభ్యర్ధన తిరస్కరించిన ఉపలోకాయుక్త వాదనలకు ఖచ్చితంగా స్వయంగా హాజరు కావాల్సిందేనని రాకపోతే అరెస్టు వారెంటు జారీచేయాల్సి ఉంటుందని సమన్లు జారీచేసారు.దాంతో బాధిత ఫిర్యాది స్వయంగా హాజరు అయ్యారు .తీరా దాఖలు చేసిన వ్రాత పూర్వక వాదనల ప్రకారం తీర్పు వెలువరిస్తాం వెళ్లమన్నారు. ప్రపంచంలో ఎక్కడా న్యాయ చరిత్రలో ఏ కేసులోను వాదనలకు రాకపోతే సమన్లు జారీ చేయటం,వారెంట్లు జారీచేయటం జరగలేదు.అయినాగాని పై 3 సంఘటనలలో నేరుగా వారిపై క్రిమినల్ కేసులు దాఖలు చేయటానికి వీలులేదు. హైకోర్టు అనుమతితో మాత్రమే కేసు దాఖలు చేయాలి.ఇలా మానశిక హింసకి సంభంధించి ఎన్నైనా ఉదాహరణలు చెప్పవచ్చు. కనుక అధికార దుర్వినియోగంచేస్తూ ఎవరైనా మానశిక హింసకి గురిచేస్తే ఎవరినుండి ఎలాంటి అనుమతులు అవశరం లేకుండా నేరుగా క్రిమినల్ కేసు దాఖలు చేసే అవకాశం కల్పిస్తూ సవరణలు చేయాల్సిన అవశరం ఎంతైనా ఉంది. ఆ మేరకు రియల్ హీరో మోది తగు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.